వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు


ఆర్డీఓ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఆర్డీఓ సుబ్బారెడ్డి


ఒంగోలులో విశిష్ట సాహిత్య సేవ పురస్కారం అందుకున్న కుర్రా ప్రసాద్


ప్రకాశం భవనంలో జెండా వందనం నిర్వహిస్తున్న జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ


హైదరీ క్లబ్: జెండా ఆవిష్కరణలో కలెక్టర్ తమీమ్ అన్సారియా

- ఘనంగా స్వాతంత్య్ర వేడుకలు
- ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణలు
- పలు చోట్ల ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- కలెక్టరేట్‌లో జాతీయ జెండా ఎగురవేసిన జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ

ఒంగోలు అర్బన్: దేశ స్వాతంత్య్రం కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసిన స్వాతంత్య్ర సమరయోధులను స్ఫూర్తిగా తీసుకుని దేశంపై బాధ్యతగా ఉండాలని జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ రోణంకి అన్నారు. గురువారం ప్రకాశం భవనంలో 78వ స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండా ఎగురవేశారు. డీఆర్‌ఓ విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసరావు, డీఎస్‌ఓ ఉదయభాస్కర్, కలెక్టరేట్ విభాగాల అధిపతులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఒంగోలు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీఓ సుబ్బారెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ప్రజలకు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. డీఏఓ కృష్ణారావు, రాము, రామకృష్ణ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్..
ఏపీ స్టేట్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో నాయకులు తిరంగ జెండాను ఎగురవేసి గౌరవవందనం స్వీకరించారు. అధ్యక్షుడు రామమోహన్‌రావు, ఇతర నాయకులు కె. వెంకటేశ్వర్లు, బీవీ శేషయ్య, సత్య, నారాయణరాజు, సుబ్బారావు, బ్రహ్మనాయుడు, ఇతన సభ్యులు పాల్గొన్నారు.

భాగ్యనగర్ శ్రీచైతన్యలో...
ఏజీఎం అనిల్, ప్రిన్సిపాల్ హర్షవర్ధన్ జాతీయ జెండాను ఎగురవేసి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం దేశభక్తి పెంపొందించేలా స్వతంత్య్ర సమరయోధుల కథలను విద్యార్థులకు వివరించారు. వారి స్ఫూర్తితో ఉన్నత స్థానాలకు ఎదిగి దేశ సేవ చేయాలని పిల్లలకు చైతన్యం కలిగించారు. స్కూల్ ఉపాధ్యాయులు, డీన్స్, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపట్నం: మండలంలో స్వాతంత్య్ర వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. సచివాలయాలు, పంచాయతీలు కార్యాలయాలు, ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, మెరైన్ పోలీస్ స్టేషన్, కొత్తపట్నం, ఈతముక్కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్ సెంటర్లు, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో వేడుకలు జరిగాయి. స్థానిక బొమ్మిశెట్టి సీతమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఎం.శ్రీదేవి అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ బ్రిటిష్ సర్కార్‌ను ఎదుర్కోవడానికి ఎంతో మంది పోరాటాలు చేసి ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థి దశ నుంచే అలవాటు పడాలన్నారు. ఎస్ ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌ల్లోని స్వాతంత్య్ర వేడుకల్లో కరస్పాండెంట్ ములకా రామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మోటుమాల సర్పంచ్ కోడూరి గోపి మాట్లాడుతూ నేటి స్వేచ్ఛను అంతా ఆస్వాదించాలన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వైస్ ఎంపీపీ తాతా ఉమమహేశ్వరి, తహసీల్దార్ పిన్నిక మధుసూదన్‌రావు, ఎంపీడీవో డాక్టర్ పి.సుజాత, మెరైన్ సీఐ కట్టా శ్రీనివాసరావు, ఎస్సై బి.సాంబశివరావు, డాక్టర్ శివపార్వతి, డాక్టర్ వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ సీటు విద్యార్థికి ప్రోత్సాహక బహుమతి
మద్దిపాడు: మండలంలోని ఇనమనమెళ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివి ట్రిపుల్ ఐటీ సీటు సాధించిన చందలూరి సాయి భార్గవ్‌కు గ్రామానికి చెందిన కసుకుర్తి సుధాకరరెడ్డి, విజయలక్ష్మి దంపతులు 10 వేల రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. గురువారం పాఠశాలలో జరిగిన 78 వ స్వాతంత్య్రదినోత్సవంలో భాగంగా పదిలో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురికి పది వేల రూపాయల చొప్పున అందించారు. గ్రామానికే చెందిన దేవరపల్లి వెంకట రమణారెడ్డి గత విద్యాసంవత్సరంలో 6,7,8,9 తరగతుల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించి విద్యార్థులకు తరగతికి ఐదు వేల రూపాయల చొప్పున 20 వేల రూపాయల నగదు బహుమతి అందించారు. గ్రామానికి చెందిన నయనాల ఆంజనేయులు 7వ తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు 1200 రూపాయలు అందించారు. విద్యా కమిటీ తరపున భావన్నారాయణ విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. గత రెండు రోజులుగా పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలు సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు.


ఒంగోలు: జాతీయ జెండా ఆవిష్కరణలో వాసవీ క్లబ్ సభ్యులు

యానాదయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినికి..
స్థానిక కడియాల యానాదయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివి ట్రిపుల్ ఐటీకి ఎంపికైన షేక్ సమీరాకు ప్రోత్సాహక బహుమతి అందించారు. పిన్నింటి శ్రీరాములు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కిషోర్ కల్యాణి ఈ ఆర్థిక సహాయాన్ని విద్యాకమిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ సమ్మద్ చేతుల మీదుగా 10 వేల రూపాయలు పంపిణీ చేశారు. హెచ్‌ఎం పి. కోటిరెడ్డి మాట్లాడుతూ పోత్సాహకాలు అందించడం అభినందనీయమన్నారు. కల్యాణి విద్యాకమిటీ వైస్ చైర్మన్ స్వరూపా రాణి పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో..
మద్దిపాడు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు మువ్వన్నెల జండాల రెపరెపలతో మురిసి పోయాయి. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి జెండా ఎగురవేసి మండల ప్రజలకు అభినందనలు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా కార్యాలయ అధికారులు జెండా ఎగురవేశారు. ఎంఈఓ ఎంవీఆర్ ఆంజనేయులు, కార్యాలయ ఏఓ సుబ్బారావు ఎంపీటీసీ సభ్యులు సర్పంచ్‌లు మండల పార్టీ కన్వీనర్ మండవ అప్పారావు, పలువురు అధికారులు చిన్నారులు పాల్గొన్నారు.


ఒంగోలులోని శ్రీచైతన్య స్కూల్‌లో జెండా ఎగురవేస్తున్న ప్రిన్సిపాల్ హర్షవర్ధన్

కుర్రా ప్రసాద్‌కు విశిష్ట సాహిత్య సేవా పురస్కారం
ఒంగోలు మెట్రో: సాహితీవేత్త కుర్రా ప్రసాద్ బాబు సాహితీ పురస్కారం లభించింది. స్వాతంత్ర వేడుకల్లో భాగంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో కలెక్టర్, ఎస్పీల సమక్షంలో మంత్రి డోలా వీరాంజనేయ స్వామి దీనిని అందించారు. జిల్లాలో శ్రీకృష్ణదేవ రాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి స్థాపించి 2003 నుంచి ప్రతి సంవత్సరం శ్రీకృష్ణదేవరాయ ఉగాది కవితా మహోత్సవాలు నిర్వహిస్తూ, రాష్ట్ర స్థాయిలో కుర్రా కోటిసూర్యమ్మ స్మారక సాహితీ పురస్కారాలను ఆయన అందిస్తున్నారు. నాగభైరవ కళాపీఠం అధ్యక్షుడు నాగభైరవ ఆదినారాయణ, నరసం గౌరవ అధ్యక్షురాలు టి.అరుణ, కళామిత్ర మండలి అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మ రావు, నాగినేని మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, మిడసల మల్లికార్జున రావు, కనమాల రాఘవులు, రాహుల్ ఫౌండేషన్ ట్రస్ట్ అధ్యక్షులు కరణం రాఘవరావు, జిల్లా రంగ భూమి కళాకారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు బేతంశెట్టి హరిబాబు అంగలకుర్తి ప్రసాద్, డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు మారుతీ భాస్కర శర్మ, పుచ్చకాయల గోవర్ధన రెడ్డి, డాక్టర్ మొగిలి దేవ ప్రసాద్ తదితరులు అభినందనలు తెలిపారు.


మద్దిపాడు: జెండా వందనం చేస్తున్న ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు


ఇనమనమెళ్లూరులో సాయి భార్గవ్‌కు బహుమతి అందిస్తున సుధాకరరెడ్డి


కొత్తపట్నం: ఎస్ ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో 78వ స్వాతంత్ర్య వేడుకలు

హైదరీ క్లబ్ లో కలెక్టర్ జాతీయ జెండా ఆవిష్కరణ
స్థానిక హైదరీక్లబ్లో గురువారం కలెక్టర్, హైదరీ క్లబ్ అధ్యక్షులు ఎ. తమీమ్ అన్సారియా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. హైదరీ క్లబ్ ఉపాధ్యక్షుడు చంద్ర మోహన్ రెడ్డి, కార్యదర్శి, రాఘవ, ట్రెజరర్ ఆంజనేయులు, సహకార్యదర్శి ఎ. గురునాథరావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఒంగోలు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో..
ఒంగోలు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఏనుగు చెట్టు వద్ద గల మహాత్మా గాంధీ సెంటర్లో జెండా వందనం కార్యక్రమం నిర్వహించారు. మహనీయుల బలిదానాలను అంతా గుర్తుంచుకోవాలన్నారు. ముఖ్య అతిథిగా కొల్లిపల్లి సురేష్, ఆఫీసర్ గార్లపాటి బ్రహ్మానందం పాల్గొన్నారు. పిల్లలకు పుస్తకాలు, పెన్సిళ్లు, బిస్కెట్లు, చాక్లెట్లు అందించారు. గుర్రం రంగనాథ్ , దర్శి మనోహర చంద్రశేఖర్, పబ్బిశెట్టి వినోద్, పబ్బిశెట్టి గోవర్ధన్, మువ్వల నాగరాజు , సామీ సత్యనారాయణ, మద్దు అరవింద లక్ష్మి భూమా శ్రీను, సంపత్, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఒంగోలు సెంట్రల్: ఆచార్య ఎన్‌జీ రంగా భవన్‌లో గురువారం స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గౌరవ అధ్యక్షుడు ఆళ్ల వెంకటేశ్వరరావు జెండాను ఆవిష్కరించి సందేశం అందించారు. అనంతరం మిఠాయిలు పంచి పెట్టారు.

ఉత్తమ సేవలకు ప్రశంస


ప్రశంస పత్రం అందుకుంటున్న ఒంగోలు టౌన్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీకంఠ శ్రీనివాసరావు


మంత్రి డోలా స్వామి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకుంటున్న ఒంగోలు ఆర్డీఓ కార్యాలయ పరిపాలనాధికారి కృష్ణారావు


కొండపి ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్ ఎందేటి హనుమంతరావుకు..

ఒంగోలు సబర్బన్: రెవెన్యూ విభాగంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను పలువురు అధికారులకు ప్రశంస పత్రాలను మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అందజేశారు. స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గురువారం జరిగిన 78వ స్వాతంత్య్ర వేడుకల్లో అధికారులకు ప్రశంస పత్రాలు అందజేసి గౌరవించారు.
ఒంగోలు ఆర్డీఓ కార్యాలయంలో పరిపాలనా అధికారిగా పనిచేస్తున్న కృష్ణారావుతో పాటు కొండపి తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల విభాగంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఎందేటి హనుమంతరావు, ఒంగోలు తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కమ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న శ్రీకంఠ శ్రీనివాస రావులకు ఆయన అందజేశారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..
ఒంగోలు: స్థానిక సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు వెంకటేష్, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరపాటి రమేష్ విజేతలకు బహుమతులు అందించారు. తాతా అశోక్ కుమార్, పోకూరి నవీన్, కోశాధికారి బొమ్మిశెట్టి లక్ష్మణస్వామి తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా సెంట్రల్ స్కూల్లో..
ఒంగోలు: స్థానిక సాయిబాబా సెంట్రల్ స్కూల్లో కరస్పాండెంట్ జీవీ భాస్కర్ జాతీయ జెడా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. పాఠశాల అకడమిక్ డైరెక్టర్ సాయినాధుని శృతి, ప్రిన్సిపాల్ యం.మహేష్, శశిలక్ష్మి పాల్గొన్నారు.

మాజీ సైనికుల సంఘ కార్యాలయం వద్ద..
ఒంగోలు: స్థానిక మాజీ సైనికుల సంక్షేమ సంఘం కార్యాలయంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. నెప్పలి నాగేశ్వరరావు, చుండూరి శ్రీరామమూర్తి, గుమ్మడి వెంకట్రావు, తుళ్లూరి వెంకటేశ్వర్లు, అలపాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


సాయిబాబా సెంట్రల్ స్కూల్లో స్వాతంత్ర్య సంబరాలు

నగర పాలక సంస్థ కార్యాలయంలో..
ఒంగోలు సబర్బన్: నగర పాలక సంస్థ కార్యాలయంలో స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా జరిగాయి. మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్ర పటాలకు నివాళులర్పించారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ జశ్వంతరావు, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.


జెండా వందనం చేస్తున్న లయన్స్‌క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ అధ్యక్షుడు వెంకటేష్


జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి

ఒంగోలు రూరల్: ఒంగోలు తహసీల్దార్ వాసు బాబు జాతీయ పతకాన్ని వాసు బాబు ఆవిష్కరించారు. డిప్యూటీ ఎంఆర్ఓ అజయ్ కుమార్ రెడ్డి, ఆర్ఐ చిరంజీవి పాల్గొన్నారు. ఒంగోలు ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మల్లిఖార్జున రెడ్డి ఆవిష్కరణ చేశారు. ఎంపీడీఓ బండి శ్రీనివాసరావుపాల్గొన్నారు. రూరల్‌లోని అన్ని గ్రామాల్లో , త్రోవగుంటలోని ఆటోనగర్‌లో స్వాతంత్య్ర వేడుకలు జరిగాయి.

చీమకుర్తి: మండల కేంద్రం చీమకుర్తి, సంతనూతలపాడు మండలాల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. చీమకుర్తిలోని బీవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. చీమకుర్తి మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి, చీమకుర్తి ప్రభుత్వ హైస్కూలులో మున్సిపల్ చైర్ పర్సన్‌తో పాటు జెడ్పీటీసీ సభ్యులు వేమా శ్రీనివాసరావు, హెచ్‌ఎం జీ.వీరాస్వామి, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందించారు. సంతనూతలపాడులోని జిల్లా ట్రిపుల్ ఐటీ కాలేజీలో డైరెక్టర్ భాస్కర్ పటేల్ చేతుల మీదుగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. పలు ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు జరిగాయి.

నాగులుప్పలపాడు: మహనీయులు త్యాగాలు మరువలేమని ఎంపీపీ అంజమ్మ కృష్ణారెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి జెండా వందనం చేశారు. పొగాకు బోర్డు కార్యాలయంలో చైర్మన్ వాకా బసివి రెడ్డి, వినోదరాయునిపాలెంలో సర్పంచ్ ఘట్టమనేని అశోక్ జాతీయ జెండా వందనం చేశారు. టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఉప్పుగుండూరులో సర్పంచ్ దేవరకొండ జయమ్మ జెండా ఆవిష్కరించిన అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు. ఎంపీడీవో జయమణి, మాదాసు రాంబాబు, కొంజేటి సురేష్, మున్నంగి వెంకట్రావు, తెలగతోటి శ్యామ్యూల్ ఉన్నారు.


చీమకుర్తిలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ


నాగులుప్పలపాడు: జెండా వందనం చేస్తున్న ఎంపీపీ అంజమ్మ కృష్ణారెడ్డి


నాగులుప్పలపాడు: జెండా ఎగురవేస్తున్న చైర్మన్ వాకా బసివిరెడి


జెండా ఆవిష్కరణలో ఎంపీపీ మల్లికార్జున రెడ్డి, తదితరులు

ఉమా మనో వికాస కేంద్రంలో...
ఒంగోలు సబర్బన్: నగరంలోని ఉమా మనోవికాస కేంద్రంలో రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టంగా సాంబ శివ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక మారుతి నగర్ రెండో లైన్‌లో ఉన్న మనో వికాస కేంద్రంలోని చిన్నారులకు, మానసిక వికలాంగులకు పండ్లు, స్వీట్లు పంచి పెట్టారు. ప్రిన్సిపాల్ ఎం.ఈశ్వర రావు, సీపీడీసీ ఎల్. నాయకులు కె.ప్రతాప్, ఎస్.రమేష్, ఏ.రమణమ్మ, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.


ఉమా మనో వికాస కేంద్రంలో మిఠాయిలు పంచి పెడుతున్న దృశ్యం

నాయకుల త్యాగాల నుంచి స్ఫూర్తి పొందాలి
ఒంగోలు టౌన్: ప్రతి ఒక్కరూ సత్య మార్గాన్ని అనుసరించాలని, జాతీయోద్యమ నాయకుల త్యాగాల నుంచి స్ఫూర్తి పొందాలని జిల్లా సబ్ జైళ్ల అధికారి కె.వెంకటరెడ్డి సూచించారు. జిల్లా కారాగారంలో గురువారం జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఖైదీలు జైలు జీవితాన్ని మానసిక పరివర్తనకు ఉపయోగించుకోవాలని చెప్పారు. దేశ స్వాతంత్య్ర పోరాటయోధుల చరిత్రను అధ్యయనం చేయాలని, దేశ సేవకు ప్రతి ఒక్కరూ అంకితం కావాలన్నారు. అనంతరం జైలు సిబ్బందికి, ఖైదీలకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. కారాగార వైద్యాధికారి కేఎస్‌వీఎస్ బ్రహ్మతేజ, జైలర్లు ఎం. శ్రీనివాసరావు, వి. రమేష్, డిప్యూటీ జైలర్ కేవీ వసంతరావు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో వేడుకలు
దేశ సేవలో వైద్యులు కీలకపాత్ర పోషిస్తున్నారని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గాదేవి అన్నారు. జీజీహెచ్ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉత్తమ సేవలను అందించిన ఉద్యోగులకు ప్రశంసపత్రాలను అందజేశారు. పలువురు ఎంఎన్‌ఓలు ఆసుపత్రికి వచ్చే రోగుల కోసం సొంత నిధులతో వీల్ చైర్ అందజేశారు. ఆర్‌ఎంఓ డాక్టర్ వి. చెంచయ్య, డిప్యూటీ డైరెక్టర్ మంజుల, అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మీ కుమారి, నర్సింగ్ సూపరింటెండెంట్ సంపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయంలో..
మన స్వేచ్ఛ కోసం, మన హక్కుల కోసం స్వాతంత్య్ర పోరాటయోధులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి పిలుపునిచ్చారు. జిల్లా గ్రంథాలయంలో ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు వేడుకల్లో పాల్గొని వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఉప గ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి, సిబ్బంది సంపూర్ణమ్మ, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

మదీనా మసీదు వద్ద ముస్లింల జెండావిష్కరణ
దేశ స్వాతంత్య్రం కోసం లక్షలాదిగా ముస్లిం పోరాటయోధులు తమ ప్రాణాలను అర్పించారని మదీనా మసీదు కమిటి ప్రెసిడెంట్ షేక్ కరిముల్లా అన్నారు. 78వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇస్లాంపేట ఫస్ట్ లైనులోని మదీనా మస్జిద్ వద్ద ముస్లింలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మహనీయుల త్యాగాలు మరవకూడదని చెప్పారు. కార్యక్రమంలో మసీదు ముసల్లీలు, కమిటీ వైస్ ప్రెసిడెంట్ హాజీ సత్తార్ , కోశాధికారి సాజిద్ ఖాన్, ముజీబ్, ఐటీఏ జిలాని తదితరులు పాల్గొన్నారు.



మదీనా మసీదు వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ముస్లింలు


జిల్లా జైలులో స్వాతంత్ర్య వేడుకలు


జిల్లా గ్రంథాలయం వద్ద జాతీయ పతాకానికి వందనం చేస్తున్న విద్యార్థినులు


జీజీహెచ్‌లో జెండావందనం చేస్తున్న సూపరింటెండెంట్, ఆర్ఎంఓ